بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 05 Sept 2025 (Telugu)

## హునైన్ యుద్ధ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 05.09.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ. أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ
نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

హునైన్ యుద్ధంలో ముస్లిం సైనికులపై శత్రువుల బాణాల దాడితో జరిగిన గందరగోళం గురించి వివరిస్తూ హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు అన్నూర్ అధ్యాయపు 64వ సూక్తి విశ్లేషణలో ప్రవక్త విధేయత ఎలా పాటించాలో తెలుపుతు ఈ సంఘటనను ఇట్లు వివరించారు. ఈ సూక్తి అనువాదమిట్లు గలదు.

(ఓ విశ్వాసులారా!) ప్రవక్త పిలుపును, మీలో కొందరు కొందరిని పిలుచునటు వంటిదని భావించకుడు. మీతో తప్పించు కొను (సలహా సంఘము నుండి) పారిపోవు వారిని అల్లాహ్ ఎరుగును. కనుక అతని (ప్రవక్త) ఆజ్ఞలను వ్యతిరేకించువారు అల్లాహ్ వైపు నుండి ఏదేని ఆపద కలుగు నని, బాధాకరమైన శిక్ష పడునని భయపడ వలయును.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. నాయకుడి మాట ముందు సామాన్యుల మాటలు ఏ మాత్రం విలువైనవి కావు. మీకు దైవ సందేశహరుని పిలుపు వినిపించిన వెంటనే మీరు దానిని స్వీకరించి, ఆ ఆదేశాలను పాటించడానికి పరుగెత్తవలెను. మీ అభివృద్ధి రహస్యం ఇందులోనే గలదు. ఒక వ్యక్తి నమాజ్ చేస్తున్నను కూడా నమాజ్ ఆపి దైవ ప్రవక్త పిలుపుకు సమాధానం ఇవ్వడం అతని కర్తవ్యం. ఎలాగైనా, ప్రవక్త పిలుపుకు వెంటనే సమాధానమివ్వడం చాలా ముఖ్యం. ఇది విశ్వాసానికి పెద్ద సంకేతాలలో ఒకటి.

మరో సందర్భంన ఇస్లామీ సైన్యంలో చెలరేగిన తొక్కిసలాట సంఘటన వివరాలను ప్రస్తావించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థిరత్వం గురించి ఇట్లు వివరించిరి. పరిస్థితి ఎంత వరకు చేరిందనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు కేవలం పన్నెండు మంది మాత్రమే మిగిలినారు. ఈ సందర్భమున హజ్రత్ అబ్బాస్ (రజి) ప్రవక్త గుర్రం ముకుతాడు పట్టుకొని ఇప్పుడు ఆగితే ప్రయోజనం ఏమియును లేదు. గుర్రాన్ని వెనక్కి తిప్పి మళ్ళీ సైన్యాన్ని సమకూర్చుకొని దాడి చేద్దాం అని విన్నవించారు.

కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. దైవ ప్రవక్తలు యుద్ధభూమి నుండి వెనుదిరగరు. ఇది చెప్పి వారు గుర్రం ముకుతాడు పట్టుకుని దానిని మరింత ముందుకు నడిపిస్తూ ఇలా పద్యాన్ని చదివారు. నేను దైవ ప్రవక్తను, అబద్ధం కాదు. ఈ రోజు నేను నాలుగు వేల మంది విల్లుకారుల మధ్య చిక్కుకున్నప్పటికీ ఆగకుండా నేను ముందుకు వెళ్తూనే ఉన్నాను. ఈ దృశ్యాన్ని చూసి నన్ను దేవుడిగానో లేదా నాలో దైవ లక్షణాలు ఉన్నాయని భావించకండి. గుర్తుంచుకోండి, నేను దేవున్ని కాదు, నేను అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడిని. కానీ ఈ ప్రవక్తలు దైవ స్వరూపులుగా ఉంటారు.

ఈ సందర్భమున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలను గట్టిగా అరుస్తు తిరిగి పిలవాలని ఆదేశించిరి. కావున ముస్లింలను పిలవగా కొన్ని క్షణాల్లోనే వినమ్రులైన అనుచరులు (రజి) ఎంతో వేగంగా యుద్ధ మైదానానికి తిరిగి చేరుకున్నారు.

అనుచరుల ఈ వినమ్రతను ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు ప్రస్తావించారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విశ్వాసంతో వీరు ప్రయోజనం పొందినవారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి ఎంత గొప్పగా ఉండెననగా ఎంతటి ప్రమాదమున్నా వారి స.అ.స. దృష్టి నుండి దేవుడు మాయమయ్యేది కాదు. ఇదే స్థాయి తమ తమ స్థాయిలో అనుచరులు రజియల్లాహు అన్‌హుమ్‌లలో కూడ ఏర్పడెను.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట స్థిరంగా నిలిచిన పురుష అనుచరులు, స్త్రీ అనుచరుల సంఖ్య మరియు పేర్లు కూడ కథనములలో లభిస్తాయి. వివిధ కథనాలలో వీరి సంఖ్య ఒక వంద వరకు ప్రస్తావించబడెను. ప్రజలు యుద్ధ మైదానం నుండి పారిపోవడంతో హజ్రత్ ఉమ్మె సులైమ్ రజియల్లాహు అన్‌హా గారికి ఎంత దుఃఖం ఉండెననగా ఆమె మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మా తర్వాతి తులకా (మీరు ఉపకారం చేస్తూ క్షమించిన మక్కా నివాసుల)ను ఎదురు పడిన వెంటనే నకిరి వేయండి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ఉమ్మె సులైమ్! నిశ్చయంగా శత్రువులకు పోటీగా మాకు అల్లాహ్ తఆలా సరిపోయాడు, అతడు ఉపకారం చేసెను.

అత్యంత ధైర్యవంతురాలైన స్త్రీ అనుచరురాలు హజ్రత్ ఉమ్మె అమ్మారహ్ (రజి) గారి ఉల్లేఖనం ఇట్లు గలదు. హునైన్ యుద్ధం రోజున ప్రజలు పారిపోతున్నప్పుడు, మేము నలుగురు మహిళలం అక్కడున్నాము. నా దగ్గర పదునైన కత్తి ఉండేది, ఉమ్మె సులైమ్ దగ్గర ఒక చురుకైన కత్తి ఉండేది. అప్పుడు ఆమె గర్భవతిగా ఉన్నను దాన్ని ఆమె నడుముకు కట్టుకుని ఉన్నారు. వారితో పాటు మరో ఇద్దరు మహిళలు కూడా ఉండిరి. హజ్రత్ ఉమ్మె అమ్మారహ్ గట్టిగా అరుస్తూ, ఓ అన్సార్! మీకు పారిపోవడంతో ఏమి సంబంధం ఉంది? అని ప్రశ్నించిరి. ఆమె ఇలా తెలిపారు. ఎర్రటి ఒంటెపై జెండా పట్టుకుని ఉన్న హవాజిన్ తెగకు చెందిన ఒక వ్యక్తిని చూశాను. అతను ముస్లింలను వెంబడిస్తున్నాడు. నేను అతని ముందుకు వెళ్లి, అతని ఒంటె మోకాళ్లపై దాడి చేశాను, దాంతో అతను

తన వెనుక వైపు నేలపై పడిపోయాడు. నేను అతనిపై దాడి చేసి, కత్తితో పొడిచి అతన్ని చంపేశాను. తర్వాత నేను అతని కత్తిని తీసుకొని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు నేను చేరుకున్నాను. వారు స.అ.స. అనుచరులను పిలుస్తున్నారు. అప్పుడు అనుచరులు తిరిగి వస్తుండిరి. అనంతరం ముస్లింలు శత్రువులపై తిరిగి దాడి చేశారు. హవాజిన్ ప్రజలు అనుచరుల ముందు కేవలం ఒంటెను పాలు పిండేంత సమయం వరకు మాత్రమే నిలబడగలిగారు. శత్రువుల ఇంతటి అవమానకరమైన ఓటమిని నేను ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదు. వారు అన్ని వైపులా పారిపోతుండిరి. నా కుమారుల వద్ద ఖైదీలు ఉండిరి.

అనుచరులు తిరిగి వచ్చినప్పుడు యుద్ధం తీవ్రంగా జరుగుతుండెను. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తల పైకి లేపి యుద్ధ సన్నివేశాన్ని చూశారు. ఆ సమయంలో వారు స.అ.స. తమ కంచర గాడిదపై సవారై ఉండిరి. వారు స.అ.స. ఇట్లనిరి. యుద్ధం చాలా తీవ్రంగా జరుగుతుంది. అనంతరం వారు స.అ.స. కంకర రాళ్లను పట్టుకొని వాటిని అవిశ్వాసుల ముఖాల వైపు విసిరి ఇట్లనిరి. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) దేవుని ప్రమాణం! ఈ ప్రజలు ఓటమికి గురయ్యారు. హజ్రత్ అబ్బాస్ (రజి) ఇట్లనిరి. నేను చూడగా ఇంతకు ముందు జరుగుతున్నట్లే యుద్ధం జరుగుతుండెను. అల్లాహ్ ప్రమాణంగా! వారు స.అ.స. కంకర రాళ్ళు విసరగానే అవిశ్వాసుల వేగం తగ్గడం మొదలై, యుద్ధం మొత్తం తలక్రిందులయ్యెను. ఈ సందర్భంగా వారు స.అ.స. ఒక దుఆ చేసినట్లు కూడా ప్రస్తావన లభిస్తుంది. అదిట్లు గలదు. ఓ అల్లాహ్! నువ్వు నాతో వాగ్దానం చేసిన విషయాన్ని నేను నీకు గుర్తు చేయిస్తున్నాను. ఓ అల్లాహ్! వారు మమ్ములను జయించి మేము వారి చేతిలో ఓటమి పాలవడం సమంజసం కాదు.

షైబా బిన్ ఉస్మాన్ ఒక గౌరవనీయమైన ఖురైషీ వ్యక్తి. ఇతని తండ్రి ఉహద్ యుద్ధంలో హత్యకు గురయ్యెను. అతను స్వయంగా ఇలా తెలుపుతుండేవాడు. మొత్తం అరబ్ ఇస్లాం స్వీకరించినా నేను మాత్రం ముస్లింగా మారను. అతనింకా ఇట్లు తెలిపెను. యుద్ధభూమిలో వారి సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కొద్దిమంది మాత్రమే మిగిలినప్పుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను నేను చంపడానికి ఇది మంచి అవకాశమని భావించాను. (నఊజుబిల్లాహ్) ఇలా భావించి నేను కుడి వైపు నుండి దాడి చేయాలని భావించాను. కాని అక్కడ అబ్బాస్ (రజి) నిలబడి ఉన్నట్లు చూశాను. అబ్బాస్ (రజి) ఉన్నప్పుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయడం సాధ్యం కాదని అనుకున్నాను. తర్వాత ఆయనపై దాడి చేయడానికి ఎడమ వైపు నుండి ముందుకు వెళ్ళాను, అక్కడ అబూ సుఫ్యాన్ బిన్ హారిస్ నిలబడి ఉండటాన్ని చూశాను. కాబట్టి అక్కడి నుండి కూడా వెనక్కి తిరిగాను. తర్వాత నేను వారి స.అ.స. పై వెనుక నుండి దాడి చేయడానికి ప్రయత్నించాను. దాడి చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్ళినప్పుడు, నేను నా కళ్ళు మూసుకొని వేగంగా వెనక్కి పరిగెత్తాను. తర్వాత అతను ఇలా చెప్పాడు. అదే సమయంలో నాకు అగ్ని జ్వాలలు లేవడం కనిపించాయి, అవి నన్ను కాల్చివేస్తాయని

అనిపించింది. అదే సమయంలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం షైబా! నా దగ్గరికి రా! అని పిలిచారు. నేను దగ్గరికి వెళ్ళాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వుతో నా యదపై తన పవిత్రమైన చేతిని రుద్ది ఇట్లు దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఇతని నుండి షైతాన్‌ను దూరం చేయ్యుము. షైబా ఇలా చెప్పేవారు. అల్లాహ్ ప్రమాణంగా! అదే క్షణంలో అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు నా చెవులు, నా కళ్ళు, నా ప్రాణం కంటే ఎక్కువ ప్రియమైనవారిగా మారినారు. ఇంకా నా హృదయం కూడా శుద్ధమైంది. అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షైబాతో ఓ షైబా! అవిశ్వాసులతో యుద్ధం చేయ్యుము అని ఆదేశించారు. అతను ఇంకా ఇలా చెప్పాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానంలో నేను ఎంతగా యుద్ధం చేశానంటే ఆ సమయంలో నా తండ్రి కూడా నా ముందు వస్తే అతన్ని కూడా హత్య చేసేవాడిని.

ఈ సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కూడా వివరించారు. వారు (రజి) ఈ సంఘటనను ప్రస్తావిస్తు ఇట్లనిరి. ఈ అభిమానమే అతని శత్రుత్వాన్ని దూరం చేసెను. యుద్ధం ముగిసిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన గుడారంలో కూర్చుని ఉన్నప్పుడు షైబా బిన్ ఉస్మాన్ వారి సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించడానికి వచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అప్పుడు నీవు ఏమి ఆలోచిస్తుంటివో, దానికంటే ఇప్పుడు అల్లాహ్ నీకు నిర్ణయించినది చాలా ఉత్తమం అని అన్నారు. ఆ తర్వాత వారు స.అ.స. షైబా యుద్ధభూమిలో తన మనసులో దాచుకున్న విషయాలన్నీ ఆయనకు చెప్పారు. షైబా అల్లాహ్ ప్రవక్త సేవలో తన గతాన్ని క్షమించమని కోరినప్పుడు అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. అల్లాహ్ నిన్ను క్షమించుగాక.

ఇదే విధంగా నజీర్ బిన్ హారిస్ దురుద్దేశం, వారి మంచి ఫలితం గురించి కూడా ప్రస్తావన లభిస్తుంది. మక్కా నుండి దురుద్దేశం, దుష్ట సంకల్పాలతో హునైన్ సైన్యంలో చేరిన వారిలో ఉండిరి. తర్వాత తరచుగా ఇట్లు అభిప్రాయపడేవారు. మా తాతముత్తాతల వలె మేము అన్యారాధనలో ఉండగా చనిపోనందుకు మేము అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. నజీర్ బిన్ హారిస్ ఇస్లాం చాలా మంచిగా ఉండెను. వీరు తర్వాత మదీనాకు వలస వెళ్ళారు. అనంతరం అక్కడి నుండి జిహాద్ సంకల్పంతో సిరియా వెళ్లారు. హిజ్రీ 15వ సం॥లో యర్మూక్ యుద్ధంలో వారికి షహాదత్ (అమరత్వం) లభించింది. మిగతా వివరాలు తర్వాత ప్రస్తావించబడును. ఇన్ షా అల్లాహ్.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔